చరిత్ర
నిన్న జరిగింది నేటి 'చరిత్ర'-నేడు జరిగేది రేపటి 'చరిత్ర'

# మన మాట

ప్రతి పదం ప్రజల పక్షం

TELANAGANA సంపుటి 7 సంచిక 21

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

శుక్రవారం | 16 మే | 2025 | పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA



# రాజన్నా ఇక భారం నీదేనన్నా

- వేములవాడలో ఆలయ విస్తరణ పనులపై రాజకీయ నీడ
- భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని విపక్షాల ఆగ్రహం
- అభివృద్ధిని ఓర్వలేకనే విపక్షాలు రాజకీయం చేస్తున్నాయన్న ప్రభుత్వం

దక్షిణ కాశిగా ప్రఖ్యాతి గాంచిన వేముల వాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనుల ప్రాజెక్టు పై రాజకీయరచ్చ నడుస్తోంది. 1100 సంవత్సరాల చరిత్ర ఉన్న అత్యంత పవిత్ర ఆలయం ఇది. ఆరంభంలో వందల సంఖ్యలో మాత్రమే భక్తులు వచ్చేవారు. రాను రాను భక్తుల రద్దీ పెరుగుతూ వస్తోంది. ఎంతగా అంటే ఇపుడు ఏటా లక్షల్లో భక్తులు వచ్చి రాజే శ్వర స్వామి కటాక్షం పొంది జీవితం ధన్యం అయ్యిందని భావిస్తున్నారు. రాజన్నను దర్శించుకుంటేనే జన్మ జన్మల పాపాలు పోతాయని నమ్ముతారు. ఇక ఆ రాజ న్నకు మొక్కుకుంటే ఎలాంటి కోరిక అయినా తీరు తుందని కూడా నమ్ముతారు.ఏటా పెరుగుతోన్న భక్తుల రద్దీతో ఆలయం లో ఇబ్బంది అయితే ఉంది.

## సుప్రభాతం నుంచి రాత్రి వరకు రాజన్నకు అన్ని పూజలూ యథాతథం
## ఆలయాన్ని మూసివేస్తారన్న వాదనలో నిజం లేదు



బి.ఆర్.ఎస్., బిజెపిలు రాజన్న ఆలయానికి చేసిందేమీ లేదు. ముఖ్యమంత్రి కేసీయార్ 2015 లో ఆలయానికి వచ్చినపుడు తన లగ్గం ఈ గుడిలోనే జరిగిందన్నారు. ఏటా వంద కోట్లు కేటాయిస్తానన్నారు. యాదాద్రితో సమానంగా వేములవాడ రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉండి ఒక్క పైసా ఇవ్వలేదు. బి.ఆర్.ఎస్. తో అంటకాగిన బిజెపి ఒక్క పైసా నిధులు ఇవ్వలేదు. ఇపుడు మేం ఆలయాన్ని అభివృద్ధి చేద్దామని ప్రయత్నిస్తోంటే ఈ రెండు పార్టీలూ రాజకీయాలు చేస్తున్నా యి. పదే పదే ఆలయాన్ని మూసి వేస్తున్నారని అంటున్నారు. ఆలయంలో దేవతామూర్తుల విగ్రహాలనుముట్టుకోడానికి వీల్లేదంటు న్నారు. అసలు ఆలయాన్ని మూసివేస్తారని ఎవరు చెప్పారు? దేవతా విగ్రహాలను ముట్టుకుంటామని ఎవరు చెప్పారు. రాజ న్నకు ఉదయాన్నే సుప్రభాత సేవతో పాటు రాత్రి దేవాలయం మూసే వరకు ఇపుడు చేస్తోన్న కైంకర్యాలు, పూజలు ,సేవలు యథాతథంగా కొనసాగుతాయి. ఏవీ ఆగవు.ఈ విషయాన్ని పదే పదే చెప్పినా బి.ఆర్.ఎస్., బిజెపిలు రాజకీయాలు చేయడం మంచి పద్ధతి కాదు.ఆ రెండు పార్టీలూ ఎలాంటి సలహాలు, సూచనలుఇచ్చినా మేం వాటిని పరిగణనలోకి తీసుకుంటాం. మంచి సలహాలు పాటిస్తాం. దయచేసి ఈ విషయంలో రాజకీయం చేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. దర్శనాలు ఆపద్దంటున్నారు. దేవాలయ విస్తరణ పనులు జరుగుతోంటే అక్కడ స్లాబులు వేస్తారు. ఇతరత్రా పనులు చేస్తారు.మన ఇంటిని అభివృద్ధి చేసి కట్టుకోవాలంటేనే మనం వేరే ఇంటికి మారతాం కానీ పనులు జరుగుతోన్న ఇంట్లోనే ఉంటామా? ఒకప్పుడు వందల మంది భక్తులు వచ్చే ఆలయానికి ఇపుడు లక్షల్లో భక్తులు వస్తున్నారు. ఆలయం మాత్రం పెరగలేదు. మన రాజన్నకు రాజయోగం కల్పించేలా ఆలయాన్ని అభివృద్ధి చేసుకోవద్దా మనం? రాజన్న ఆలయంలో చెల్లించే మొక్కులను భీమేశ్వర ఆలయంలో తీర్చుకునేందుకు ఏర్పాట్లు కూడా చేస్తున్నాం. భక్తులు వాస్తవాన్ని గమనించాలి.దయచేసి రాజకీయాల జోలికి పోవద్దు. మన రాజన్న మన దేవుడు మనల్ని చల్లగా చూస్తాడు. ఆయనకు మంచి ఆలయాన్ని రూపొందించడం మన బాధ్యత.ఆలయ అభివృద్ధికి 150 కోట్లు కేటాయించారు ముఖ్యమంత్రి. అభివృద్ధి పనులకోసం 76 కోట్ల రూపాయలవిలువ జేసే పనులకు టెండర్లు పిలుస్తున్నాం. ఇక దాపరికం ఎక్కడ ఉంది? బి.జె.పి. , బి.ఆర్.ఎస్. లు రాజకీయాలు పక్కన పెట్టాలని కోరుతున్నాను.

ఆది శ్రీనివాస్, ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే

అప్పట్లో 26 గుంటల్లో ఆలయాన్ని నిర్మించారు. ఇపుడు పెరిగిన భక్తుల సంఖ్యకు అనుగుణంగా ఉండాలంటే ఆలయాన్ని బాగా విస్తరించాలని ప్రభుత్వం భావించింది. నాలుగు ఎకరాల స్థలంలో ఆలయాన్ని పునర్నిర్మించాలని అనుకుంది. ఇందుకోసం శృంగేరి పీఠాధిపతిని కలిసి ఆయన సలహాలు సూచనలు తీసుకున్నారు. నాలుగు పర్యాయాలు ఆయనతో సంప్రదించిన తర్వాత ఆయన అనుమతులు ఇచ్చిన తర్వాత ఆలయ విస్తరణతో పాటు పట్టణ అభివృద్ధికి ప్రణాళిక రూపొందించారు.జూన్ 15 నుండి విస్తరణ పనులు మొదలు పెడతారని భావిస్తున్నారు. అయితే ఆలయ విస్తరణకు సంబంధించి ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకుందని బి.ఆర్.ఎస్,, బిజెపి. నేతలు మండి పడుతున్నారు.



భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగింది..

## ఆలయ విస్తరణ అవసరమే



నేను జర్నలిజం వృత్తిలో అడుగు పెట్టేసరికి వేములవాడ రాజన్న ఆలయానికి ఏటా 85 లక్షల ఆదాయం వచ్చేది. నేడు అది ఏటా వంద కోట్లకు పెరిగింది. ఒకప్పుడు కేవలం శివరాత్రి, శ్రీరామనవమి పండగల సమయాల్లోనే భక్తుల రద్దీ ఉండేది. ఇపుడు నిత్యం పది వేల నుండి ఇరవై వేల మంది దాకా భక్తులువస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆలయాన్ని విస్తరించాలనుకోవడం మంచినిర్ణయమే. దాంతో పాటే భక్తులకు క్యూ లైన్ కాంప్లెక్స్ ల్లోనూ..కోడెల మొక్కులు తీర్చుకునే చోట సదుపాయాలు పెంచాల్సిన అవసరం కూడా ఉంది. వేములవాడలో రోడ్లు చాలా ఇరుగ్గా ఉన్నాయి రోడ్డు విస్తరణ కూడా అవసరమే. విస్తరణ నేపథ్యంలో దర్శనాలు ఆపేస్తారన్న ఒక్క అంశాన్ని పట్టుకుని కొన్ని రాజకీయ పార్టీలు బంద్ చేశాయి. అందరూ కలిసి అభివృద్ధికి పాటు పడితే బాగుంటుంది.

దేవేందర్, సీనియర్ జర్నలిస్ట్

## బి.ఆర్.ఎస్. హయాంలో రాజన్న ఆలయానికి ఎంతో చేశాం

మిషన్ భగీరథ ద్వారా గోదావరి నీటిని తెచ్చాం



రాజన్న ఆలయానికి బి.ఆర్.ఎస్. హయాంలో జరిగినంత మేలు గతంలో ఎన్నడూ జరగలేదు.వంద కోట్లరూపాయలతో గుడిచెరువు సుందరీకరణ,బండ్ పనులు పూర్తిచేశాం.ఒక్కో ఎకరానికి కోటిరూ పాయల చొప్పున చెల్లించి30 ఎకరాల భూమిని దేవాలయ విస్తరణ కోసం ఇచ్చాం. ఇందులోనే ప్రస్తుతం పార్కింగ్ కోసం వినియో గిస్తున్నారు. 17 కోట్లతో ఏడాది పొడవునా గుడి చెరువు గోదావరి జలాలతో కళ కళ లాడాలని రాజ రాజేశ్వర ఎత్తి పోతల పథకం ద్వారా నీటిని ఎత్తిపోసే పథకాన్ని పూర్తి చేశాం. 5 కోట్ల రూపాయలతో ఆలయానికి మిషన్ భగీరథ ద్వారా నీటిని అందించాం.ఇలా మొత్తం మీద రాజన్న ఆలయం కోసమే 180 కోట్లు ఖర్చు చేశాం.ఆది శ్రీనివాస్ మాత్రం బి.ఆర్.ఎస్. హయాంలో ఒక్క పైసా కూడా ఇవ్వలేదంటున్నారు. ఇది ప్రజలను మోసం చేయడం కాదా?

ఏనుగు మనోహర్ రెడ్డి
బిఆర్ఎస్ నాయకుడు



ఎవరినీ సంప్రదించకుండా
## ఏకపక్షంగా ఎలా నిర్ణయం తీసుకుంటారు?



గత ప్రభుత్వం ఏటా రాజన్న ఆలయానికి వందకోట్లు ఇస్తామంది. చెరువు శిఖం భూములు 50 ఎకరాల మేరకు దేవాలయానికి ఇచ్చింది. ఆ భూముల్లో ఇప్పటికీ అభివృద్ధి పనులు మొదలు పెట్టలేదు. ఇపుడు ఆ భూముల్లోనే విస్తరణకు ముందుకు వెళ్లచ్చు కదా.మళ్లీ ఈ ప్రభుత్వం రోడ్డు విస్తరణ కోసం భూములు లాక్కోవడం దేనికి? అసలు ఆలయ విస్తరణ అనే పెద్ద ప్రాజెక్టు అనుకున్నప్పుడు అన్ని పార్టీలతోనూ..అన్ని వర్గాలతోనూ సంప్రదింపులు..చర్చలు జరిపి అభిప్రాయాలు సేకరించాలి కదా? అదేమీ చేయకుండా విస్తరణ అనేది కాంగ్రెస్ ఇంటి పని అన్నట్లు సొంత నిర్ణయం ఎందుకు తీసుకున్నారు? ఇపుడేమో విపక్షాలు సలహాలుసూచనలు ఇస్తే మేం పాటిస్తాం అంటున్నారు. ఇదేదో మొదటే చేయాలి కదా? భక్తులకు మౌలిక సదుపాయాలు లేవు .వాటిపై దృష్టి సారించండి.దేవాలయానికి ట్రస్ట్ బోర్డు లేదు.ఎందుకు నియమించలేదు? ఆది శ్రీనివాస్ గతంలో రెండు పర్యాయాలు ట్రస్ట్ ఛైర్మన్ గా చేశారు. ఆయనకు దేవాలయంపై అవగాహన ఉంది. మరి ఆయన ఎవరితోనూ సంప్రదించకుండా ఇలా ఎందుకుచేస్తున్నారు? ఇప్పటికైనా అందరినీ ఒక తాటిపైకి తీసుకువచ్చే ప్రయత్నం చేయాలి.

తిరుమల గౌడ్, అడ్వొకేట్

## ముందుగా భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించండి

కాంగ్రెస్ ప్రభుత్వం 60 ఏళ్లుగా పట్టించుకోని వేములవాడ ఆలయాన్ని ఇపుడు అర్జంట్ గా అభివృద్ధి చేస్తామంటోంది. ఇంతకాలం ఎందుకు చేయ లేదు? 1100 సంవత్సరాల చరిత్ర ఉన్న ఆలయాన్ని మీ ఇష్టం వచ్చినట్లు మార్చేస్తామంటే మేం చూస్తూ ఊరుకోవాలా? ఆలయానికి వాస్తు సరిగ్గా లేదని అంటున్నారు. వాస్తు బాగా లేకపోతే ఇన్ని శతాబ్దాల పాటు ఈ ఆలయం ఇంత వైభోగంగా ఎలా ఉండగలిగిందో చెప్పాలి. అభివృద్ధి పేరుతో ప్రాచీన సంస్కృతీ సంప్రదాయాలను.. దేవాలయ వైభవాన్ని తీసేస్తాం అంటే ఛస్తే ఒప్పుకోం. కోట్లాది మంది భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న అంశం ఇది. ముఖ్యమంత్రేమో ఖజానాలో చిల్లిగవ్వ లేదు..ఎవరూ అప్పులు ఇవ్వడం లేదని బీద అరుపులు అరుస్తున్నారు. మరి ఆలయ విస్తరణకు డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారు? అసలు అభివృద్ధికి ఎన్ని నిధులు కేటాయించారు? అవి ఏ అకౌంట్ లో ఉన్నాయి? అసలు మీ అజెండా ఏంటి? మేం అభివృద్ధికి వ్యతిరేకం కాదు. ఆలయ విస్తరణకు వ్యతిరేకం కాదు.ముందుగా భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించండి . ఆ తర్వాత అభివృద్ధి గురించి ఆలోచించండి. రాజన్న ఆలయాన్ని




నమ్ముకుని పది వేల మంది దాకా ఉపాధి పొందుతున్నారు. ఆలయాన్ని మూసివేస్తే వారంతా రోడ్డున పడతారు. అది ఆలోచించారా అసలు? విస్తరణ పనులు జరుగుతోన్నా దర్శనాలు ఆర్జిత సేవలు ఆపడానికి వీల్లేదు. రాజన్న కు చేసుకున్న మొక్కులను భీమేశ్వరాలయంలో తీర్చుకోమంటున్నా రు. తిరుమల వెంకన్నకు మొక్కుకున్న భక్తులు తమ ఊరిలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో తీర్చుకుంటారా? ఇలాంటి పిచ్చి లాజిక్ లు పక్కన పెట్టి ఆలయ పవిత్రను కాపాడండి. లేదంటే మహోద్యమం తప్పదు.

ప్రతాప రామకృష్ణ, బిజెపి నేత

## అభివృద్ధి ముసుగులో దేవతల విగ్రహాలుతొలగిస్తే ఊరుకోం




దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయాన్ని ఆగమేఘాల మీద అభివృద్ధి చేసేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం అంటోంది.కానీ ఆ క్రమంలో దేవాలయంలోని పవిత్ర దేవతామూర్తుల విగ్రహాలు తొలగించాలని చూస్తున్నారు .ఇది భక్తుల మనోభావాలను దెబ్బతీయడమే అవుతుంది.ఆలయ విస్తరణ సమయంలో రాజన్న దర్శనాన్ని నిలిపివేయడానికి వీలు లేదు.అది రాష్ట్రానికే అరిష్టం. మూడు సంవత్సరాల పాటు విస్తరణ పనులు జరుగుతాయంటున్నారు. అంతకాలం నిత్య కైంకర్యాలూ పూజలూ ఆపేస్తే ఎలాగ? అయోధ్య, కాశీ, ఉజ్జయినీ దేవాలయాల నిర్మాణం విస్తరణ సమయంలో దర్శనాలను నిలిపివేయకుండానే పనులు పూర్తి చేశారు. మీరు కూడా అలానే చేయండి. మీ ఇష్టం వచ్చినట్లు చేస్తామంటూ హిందువులు ఊరుకోరు.

గడప కిషోర్-
విశ్వ హిందూ పరిషత్


భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ క్రమంలోనే మే 14న బి.ఆర్.ఎస్, బి.జెపిలు వేముల వాడ బంద్ కు పిలుపు నిచ్చాయి. బంద్ విజయవంతం అయ్యిందని విపక్షాలు హర్షం వ్యక్తం చేశాయి. అయితే బంద్ పాక్షికమే అని కాంగ్రెస్ అంటోంది. బి.ఆర్ఎస్. హయాంలో చేయలేకపోయిన అభివృద్ధిని తాము చేస్తున్నామన్న అక్కసుతోనే విస్తరణ పనులను అడ్డుకోడానికి రాజకీయ రాద్ధాంతం చేస్తున్నారని వేముల వాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అంటున్నారు. మొత్తం మీద రాజన్న దేవాలయ విస్తరణ పనుల ప్రాజెక్టు ఇపుడు రాష్ట్ర వ్యాప్తంగా వార్తల్లో కెక్కింది. మరి ఈ అంశంపై రానున్న రోజుల్లో ఇంకెన్ని పరిణామాలు చోటు చేసుకుంటాయో చూడాలి. ఏం జరుగుతోందో తెలీక భక్తులు అయోమయంలో ఉన్నారు







## ఎవరితోనూ సంప్రదించకుండా ఆగమశాస్త్ర పండితుల సలహాలు తీసుకోకుండా.. స్థపతిని నియమించకుండా ఆలయాన్ని ఏం చేద్దామనుకుంటున్నారు? డి.పి.ఆర్. ఎస్టిమేట్స్ ఎంత ఉన్నాయి?




విస్తరణ పనులకు ఎంత ఖర్చవుతుంది? ఆ నిధులను ఎవరస్తారు? ప్రభుత్వం భరిస్తుందా? ప్రైవేటు సంస్థలేమైనా భరిస్తాయా? ఆలయానికి ఉన్న ఫిక్సెడ్ డిపాజిట్ల మొత్తం నుండి నిధులు తీసుకుని విస్తరణ చేస్తారని తెలుస్తోంది. దేవాలయ డిపాజిట్లలో ఒక్క రూపాయికూడా ముట్టుకోడానికి వీల్లేదు. ఉ న్నవే ఎవరితోనూ సంప్రదించకుండా ఆగమశాస్త్ర పండితుల సలహాలు తీసుకోకుండా..స్థపతిని నియమించకుండా ఆలయాన్ని ఏం చేద్దామనుకుంటున్నారు? న్నవే 150 కోట్ల రూపాయల డిపాజిట్లు ఉన్నాయి. అందులో 25 కోట్లు అన్నదానాల కార్యక్రమ నిర్వహణకే సరిపోతాయి.72 కోట్లకు పైగా పింఛన్లకు అవసరం అవుతాయి. పూర్తిగా ప్రభుత్వం నిధులతోనే విస్తరణ చేయాలి.దానికి మీ దగ్గర డబ్బులు లేవు. మరి మిమ్మల్ని భక్తులు ఎలా నమ్మాలి? యాదాద్రి అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీయార్ చాలా చేశారు. నిపుణులతో కమిటీలు వేశారు. అన్ని వర్గాలతో సంప్రదించారు. ఆయనే ముఖ్యమంత్రి కాబట్టి ఎంత ఖర్చయినా దగ్గరుండి విడుదల చేశారు. మరి వేములవాడ ఆలయాన్ని ఇక్కడి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ విస్తరిస్తామంటే ఎలా నమ్మాలి? ఆయన మరో మూడేళ్లపాటు మాత్రమే ఎమ్మెల్యేగా ఉంటారు. ఆలోగా పనులు పూర్తి కాకపోతే ఎవరు బాధ్యత తీసుకుంటారు? ఎట్టి పరిస్థితుల్లోనూ దర్శనాలు ఆపడానికి వీల్లేదు. ఈ విషయంలో రాజీపడేదే లేదు. భక్తుల పక్షాన మేం పోరాటాలు చేస్తాం.

చల్మెడ లక్ష్మీ నరసింహారావు,
వేములవాడ బి.ఆర్.ఎస్. నేత




## అయిదేళ్ల పాటు యాదాద్రిని మూసేసినపుడు ఏం చేశారు?



వేములవాడ రాజన్న ఆలయం అభివవృద్ధి చేస్తోంటే బి.ఆర్.ఎస్. , బిజెపిలు ఓర్వలేకపోతున్నాయి. తమ హయాంలో చేయలేని పని కాంగ్రెస్ హయాంలో జరుగుతోందనే వారు రాజకీయాలు చేస్తున్నారు. విస్తరణ సమయంలో ఆలయంపై ఆధార పడ్డ వేలాది మంది వీధిన పడతారని అంటున్నారు. మరి యాదాద్రి ని అయిదేళ్ల పాటు మూసివేసినపుడు ఆ ఆలయంపై ఆదార పడిన వేలాది మంది ఏమయ్యారో అన్న ఆలోచన బి.ఆర్.ఎస్, బిజెపిలకు ఎందుకు రాలేదు? ఇప్పటికైనా మన వేములవాడలో జరుగుతోన్న అభివృద్ధికి ఇక్కడ ఉండే అన్ని రాజకీయ పార్టీలూ కలిసి రావాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

పులి రాంబాబు గౌడ్, కాంగ్రెస్ నేత

## భక్తులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

రాజన్న పూజలన్నీ యథాతథంగా జరుగుతాయి

ఆలయ విస్తరణ కారణంగా పూజలన్నీ ఆగిపోతాయన్నట్లుగా కొందరు చేస్తోన్న ప్రచారంలో వాస్తవం లేదు. రాజ రాజేశ్వర స్వామికి అన్ని పూజలు, కైంకర్యాలు యథాతథంగా జరిగి తీరతాయి. భక్తులు కూడా తమ తమ అభిషేకాలు, పూజలను భీమేశ్వర ఆలయంలో చేసుకోవచ్చు. అక్కడ ఇందుకోసం ఏర్పాట్లు కూడా చేస్తున్నారు. రాజన్న ఆలయాన్ని అద్వితీయంగా అద్భుతంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మన ఎమ్మెల్యే అందుకోసం పాటు పడుతున్నారు. మనం అందరం కూడా సహకరిస్తే రాజేశ్వర స్వామి ఆలయం అత్యంత సుందరంగా విశాలంగా భక్తుల రద్దీని తట్టుకునేలా రూపు దిద్దుకుంటుంది.

శరత్ శర్మ, ప్రధాన అర్చకులు,
రాజ రాజేశ్వర స్వామి ఆలయం



# ఏములవాడ రాజన్న..

# శివోహం... శివోహం..





## నేను బోళాశంకరుడిని

## నేను స్మశానవాసిని

## నేను నిరాడంబరుడిని

శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు అని అంటారు. అలాంటిది నాగుడి నిర్మాణంలో న ఆజ్ఞ లేనిదే జరుగుతుందంటారా? ఎందుకు నాభక్తులలో ఈ మనస్పర్ధలు సర్వేజనా సుఖినోభవంతు. అందరూ బాగుండాలి నిస్వార్ధంతో కూడిన భక్తుల కోరికలు తీర్చడమే నా కర్తవ్యం మిమ్మల్ని పూలు తెమ్మన్నానా పండ్లు తెమ్మన్నానా రకరకాల నైవేద్యాలు పెట్టమన్నానా భక్తిశ్రద్ధలతో తలుచుకుంటే చాలు అదే నాకు పెద్ద ముడుపు. చెంబెడు నీళ్లు చిటికెడు భస్మం మూడు బిల్వపత్రి ఆకులు అవే కదా నాకు ఆనందం. ఏ భక్తుడు ఇబ్బంది పడ్డ అది నాకే కదా బాధ. బంధాలు బాంధవ్యాలతో నన్ను రాజన్న అని పిలుస్తున్నారు అందుకు నేను పరవశించి పోతున్నాను కుటుంబంలో సభ్యునిగా ప్రతి ఒక్కరూ నన్ను కుల,మత విభేదాలు లేకుండా రాజన్నగుడి అని



పిలుస్తున్నారు. అది విన్నప్పుడల్లా నా మనసు ఎంతో ప్రశాంతంగా ఉంటుంది అలాంటిది నా భక్తులలో అలజడులు అపార్ధాలు ఉండ కూడదనేది నా బాధ నా నాగభరణుడు అప్పుడప్పుడు నాకు ఇలాంటి బాధలే చూపిస్తుంటాడు. మరి నేను ఎన్ని భరిస్తున్నాను మీకు తెలుసా మంచు లాంటి నీళ్ల పరవళ్ళతో గంగను శిరస్సుపై పెట్టుకున్నాను పక్కనే

అదే చల్లదనంతో చంద్రవంకను పెట్టుకున్నాను నుదుటిపై భస్మాలను చేసే అగ్ని గుండం లాంటి మూడవ కన్నును పెట్టుకున్నాను గొంతులో గరళాన్ని పెట్టుకున్నాను కడుపులో సమస్త సృష్టిని పెట్టుకున్నాను అయినా భక్తుల స్వచ్ఛమైన కోరికలు తీర్చడంలో ఏ రోజు వెనుకాడలేదు. ఇది ఆ పరమేశ్వరుడు రాజన్న మాట...





అనిల్ కుమార్ కుంట....
SANDESH PLUS
93933 44405